


GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 157 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# తదుపరి తరం సంస్కరణలు అవసరం



2 లో

అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ

## నేడు రేషన్ దుకాణాలు బంద్

### రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు



హైదరాబాద్,సెప్టెంబరు4(సమయజ్యోతి): తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గత ఐదు నెలలుగా కమీషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు.

## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

### ముబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు




హైదరాబాద్; సెప్టెంబరు4 (సమయజ్యోతి): ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కై-వసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1 ఎక్స్ -టె-న్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కె న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి పెమ్మసానితో తమ్మల భేటీ

### రఘునాథపాలెం డ్రైనేజీకి నిధులకు విజ్ఞప్తి




న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసానితో భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం 110 కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృది శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో గురువారం భేటీ అయ్యారు. రఘునాథపాలెం మండలం తండాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. నిధులు మంజూరులో చొరవ తీసుకోవాలని పెమ్మసాని ని కోరాను 110 కోట్ల రూపాయలు డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

### అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు

హైదరాబాద్, సెప్టెంబర్4(సమయజ్యోతి): గణేశ్ మహానిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



2 లో

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

### తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి

దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం
వాటిల్లింది కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లకు వినతి తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల

## నష్టపోయిన విద్యార్థులకు భరోసా

2 లో

కొడంగల్ ఎంతో ..నాకు
కామారెడ్డి కూడా అంతే
ఇళ్లు కోల్పోయిన వారికి
కొత్త ఇళ్లు కట్టిస్తాం
నష్టపోయిన రైతులను
ఆదుకుంటాం
జలమయమైన కామారెడ్డి
జిఆర్ కాలనీలో పర్యటన
భాధిత ప్రజలతో
చర్చించిన సిఎం రేవంత్





## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

### ట్రంప్‌కు శశిథరూర్ సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు4(సమయజ్యోతి): ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు.అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగిన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

# నష్టపోయిన విద్యార్థులకు భరోసా

మొదటి పేజీ తరువాయి

**కామారెడ్డి, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి

రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

## జిఎస్టీ సంస్కరణలతో

# పేదలకు ఊరట

## దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షాతిరేకాలు

## మీడియాతో బిజెపి అధ్యక్షుడు మాధవ్

**మచిలీపట్నం, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రైవేటీకరణ ఆందోళనలు సరికాదు

## విశాఖ ఉక్కు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

**ఏలూరు, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బారి నుంచి లాభాల బాట పట్టించేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ అనవసర ఆందోళనకు దిగడం సరికాదన్నారు. అలా అయితే నిధులు ఇచ్చి ఎందుకు కాపాడుతామని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేస్తారంటూ పార్టీల నాయకులు అర్థంలేని ఆరోపణలు మానుకోవాలన్నారు. కేంద్రం రూ.11,500 కోట్లు- ఇచ్చింది నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను కాపాడేందుకే. స్టీల్ ఎ÷-లాంట్ భవిష్యత్ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు అందరూ సహకరించాలి. ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ధోకా లేదు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకుల సహకారంతో ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం అని అన్నారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు. జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో విప్లవాత్మక మార్పులు వస్తాయి. సాధారణ ప్రజల జీవన స్థితిగతుల్లో సమూల మార్పులు రానున్నాయి. రెండు స్లాబ్‌లతో రానున్న రోజుల్లో మరింత వెసులుబాటు- కలగనుంది. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, జాతీయరహదారులపై ప్రత్యేక దృష్టి సారించాం. 165వ జాతీయ రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైంది. త్వరలో నరసాపురం - చెన్నై వందే భారత్ రైలు ప్రారంభం కానుంది. నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులరైజ్ చేస్తాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కలెక్టరేట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలిపారు.

# వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

**హైదరాబాద్, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్‌సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు -టె-ట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో -టె-ట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో -టె-ట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ- నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ-, శాతవాహన వర్సిటీ-, పాలమూరు వర్సిటీ-, మహాత్మాగాంధీ వర్సిటీ-, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ-, డా.బి.ఆర్.అంబేడ్కర్ వర్సిటీ-ల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు- రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ-లు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మందిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో జీహెచ్ఎమ్/ప్రిన్సిపాల్‌లు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు-, పీడీలు, ఎల్ఎఫ్ఎల్‌లు 21 మంది, ఎస్‌జీటీ-, పీఈటీ-, లాంగ్వేజ్ పండిట్‌లు, టీజీటీ-లు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీ-చర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నుంచి ఒకరు ఉన్నారు.

# కవి డా జొన్నకూటి కి తెలుగు తేజం పురస్కారం.

సమయజ్యోతి సెప్టెంబర్ 4తాళ్లపూడి

శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశ్రీ కళావేదిక, భువన చంద్ర టౌన్ హాల్ నరసరావుపేట పల్నాడు జిల్లాలో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. దేశంలోని నలు మూలాలనుండి తెలుగు కవులు హాజరయ్యారు. హూరైన కవులలో తెలుగు భాష తెలుగు సాహి త్య పరిరక్షణకు పాటుపడుతున్న కొందరిని తెలుగు తేజం పురస్కారంతో సత్కరించారు. ఈ క్రమంలో తాళ్లపూడి మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, వ్యాసకర్త, ప్రచురణ కర్త, ఉపాధ్యాయాలు, జర్నలిస్ట్ డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ చేస్తున్న సాహితీ సేవకుగాను స్థానిక శాసనసభ్యులు చెదలవాడ అరవింద్ బాబు మరియు రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు, శ్రీశ్రీ కళావేదికా అంతర్జాతీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్ తెలుగు తేజం పురస్కారం ప్రధానం చేశారు. తెలుగు తేజం పురస్కారం అందుకున్న ప్రమోద్ కు గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.



# మహా కర్మ యోగి శిక్షణను క్షేత్రస్థాయిలో విజయ వంతంగా చేయాలి .

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్ బోథ్

సోనాల మండల కేంద్రం లో ఎం . పి.డి. ఓ.కార్యాలయంలోగత రెండు రోజులుగా జరుగుతున్న మహా కర్మ యోగి కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ రాజేశ్వర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి నోచుకోలేక, కనీస మౌలిక వసతులు కరువై నివసిస్తున్న ఆదివాసీల అభివృద్ధికై ..కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మహా కర్మ యోగి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోనాల మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అన్ని ప్రభుత్వ విభాగాల నుండి అధికారులు హాజరు కావటం జరిగింది. ప్రణాళిక ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ గిరిజన గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ లెవల్ మాస్టర్ ట్రైనర్లు ,వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది




# శ్రీ వెంకటేశ్వర మదర్ తెరిసా హైస్కూల్లో టీచర్స్ డే సంబరాలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

తల్లి, తండ్రి తర్వాత అంతటి ఉన్నత స్థానాన్ని అధిరోహించేది కేవలం గురువు... అలాంటి గురువుల్లో మొదటి స్థానంగా నిలిచేది ఉపాధ్యాయులు... తరగతి గదుల్లో గంభీరంగా కనిపించే ఉపాధ్యాయులను కలవాలన్న... వారితో మాట్లాడాలన్నా వారితో కరాచరణం చేయాలన్న... విద్యార్థులకు టీచర్స్ డే ఒక మంచి తరుణం. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులు ' ఓం గురుభ్యో నమః , హ్యాపీ టీచర్స్ డే అంటూ అక్షరాల ఆకృతిలో కూర్చుని ఉపాధ్యాయుల పట్ల తమ అనురాగాన్ని ఆప్యాయతను అందించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, హెడ్మాస్టర్లు సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి లు పాల్గొన్నారు..







# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 04.

భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. అనంతరం తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్

నేరడిగొండ మండలంలోని బుర్కపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించినందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి గ్రామస్తులంతా కలిసి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమను ఎవరూ పట్టించుకోలేదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆనాడు మాటిచ్చి నేడు బీటీ రోడ్డును మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామ పురుషులు,మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు, గ్రామస్తులంతా కలిసి ధన్యవాదాలు తెలిపారు.



# వడూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్

రిజర్వేషన్ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వడూర్ బిసి నాయకులు హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకున్న ఈ చర్య పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, పాల శంకర్, దరందాస్ మహేందర్, కొప్పుల ఉషన్న, గంగారెడ్డి, బోలశెట్టి రాములు, సాంగు భోజన్న,పాల వెంకటరమణ,గుడ్ల పెద్ద బాపు,కొప్పుల భోజన్న,ప్రవీణ్ వడూర్ బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గణపతి పూజ సైన్స్ తో ముడిపడి ఉంది.వృక్ష శాస్త్ర వేత్త వరప్రసాదరావు.

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్



పూర్వ కాలము నుండి మనం చేసే ప్రతి పూజ పర్యావరణ పరిరక్షణ లో ఉపయోగపడేదే అని ప్రముఖ వృక్ష శాస్త్ర నిపుణులు డా వేముగంటి వరప్రసాద్ రావు అన్నారు. దీనికి ఆయన గణపతి పూజ లో ఉపయోగించే 21 రకాల పత్రాలు ( ఆకులు ) అవి మనకు మరియు పర్యావరణ హితం నకు మరియు ఆయుర్వేద పరము గా ఎలా ఉపయోగపడుతుంది అని ఒక పరిశోధన పత్రం రాసారు. ఈ పరిశోధన పత్రం అంతర్జాతీయ జర్నల్ లో ప్రచురించబడింది..కావున మట్టి వినాయక నిమజ్జనం తో పాటు ఈ 21 పత్రాలు నీటి లో నిమజ్జనం చేయడం వలన అనేక ఉపయోగము లను ఆయన వివరించారు. ఇలాంటివి పరిశోధన లు ముందు ముందు కూడా కొనసాగిస్తా అని ఆయన పేర్కొన్నారు .గతం లో దాదాపు 14 బుక్స్ ని ఐ ఎస్ బి ఎన్ ఇండియన్ స్టాండర్డ్ బుక్ నంబర్ తో మరియు 9 జాతీయ అంతర్జాతీయ పరిశోధన పత్రాలను డా వరప్రసాద్ ప్రచురించారు. డా వరప్రసాదరావు స్వ గ్రామము కరీంనగర్ జిల్లా తాడికల్ కాగా ఆయన ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా బేల లో కీర్తన డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి 13.24 కోట్లు మంజూరు

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్



గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నేడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గిరిజన శాఖ జీవో నం. 240 ద్వారా నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు బిటి రోడ్ల నిర్మాణానికి రూ. 13.24 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా నేరడిగొండ మండలంలోని గౌలిగూడ గ్రామానికి రూ. 1.10 కోట్లు, బర్కపల్లి గ్రామానికి రూ. 57 లక్షలు, సేవాదాస్ నగర్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3.35 కోట్లు, నారాయణ పూర్ గ్రామానికి రూ. 20 లక్షలు మరియు తాంసి మండలంలోని వడ్డడి నుంచి తాంసి వరకు 87 లక్షలు, తాంసి నుంచి కుచులపూర్ వరకు రూ. 1.20 కోట్లు, పొన్నారి నుంచి కప్పర్ల రూ. 1.50 కోట్లు, జామిడి నుంచి సవర్గావ్ రూ. 1.80 కోట్లు, బండల నాగపూర్ నుంచి వడ్డాడి కి రూ. 2.65 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి కష్టపడతానని ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికే ఎమ్మెల్యే అయ్యాయని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గతంలో సైతం రోడ్లు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని ముందు ముందు కూడా నియోజకవర్గానికి రోడ్లు మరియు ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు చరపట్టడానికి కృషి చేస్తానని అన్నారు.

# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి పూజలు నిర్వహించిన కలెక్టర్, సీ.పీ

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ సెప్టెంబర్ 04 :

వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించి, అన్నదానం నిర్వహించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. గురువారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి, సీ.పీ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# జీఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ– మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి.

## నేడు బాల్కొండ నియోజకవర్గంలో పర్యటించనున్న కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 8:00 నుండి 10:00 గంటల వరకు మోర్తాడ్ ప్రజా నిలయంలో అందుబాటులో ఉంటారు. అనంతరం కోడిచర్ల గ్రామంలో ఒక బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారు. మెండోర మండల కేంద్రంలో ఒక బాధిత కుటుంబాన్ని, ముప్కాల్ మండల కేంద్రంలో, అంక్సాపూర్ లో పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు.పచ్చలనడుకుడ పున్నంరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. సికింద్రాపూర్ పెద్దమ్మకాడి తాండాలో పర్యటిస్తారు. హాసకొత్తూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు.

## భైంసాలో మతసామరస్యం ముస్లిం మత పెద్దలతో ఘన స్వాగతం అందుకున్న 1921 గణేశుడు

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 04.**

భైంసా పట్టణంలో గణేశ్ శోభాయాత్ర ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతుంది.ఈ సందర్భంగా భైంసా పట్టణంలోని పంజేష మసీదు వద్ద ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పెద్దలు బబ్లూ మహరాజ్, ముస్లిం మత పెద్దలు కలిసి 1921 నుండి ప్రతిష్టిస్తున్న చారిత్రాత్మక గణేశుడిని ఆత్మీయంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు.మతాల మధ్య స్నేహభావానికి, సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన అందరినీ ఆకట్టుకుంది. గణేశ్ విగ్రహానికి ముస్లిం మత పెద్దలు ఘన స్వాగతం పలికి సోదరభావంతో గణేశ్ శోభాయాత్రను ఆశీర్వదించడం విశేషం. ఈ సందర్భం భైంసా ప్రజలకు మరపురాని జ్ఞాపకంగా నిలిచింది.



## భజన పాటలు పాడుతూ గణేశుని శోభాయాత్ర



**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం గణనాథుని నిమజ్జన కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు. భక్తజనులు భజనలు చేస్తూ వినాయకుని శోభాయాత్ర జరిపారు. శోభాయాత్ర సందర్భంగా మహిళలు మంగళహారతులతో నీరాజనం పలికారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక బాలకిషన్, సంఘ ప్రతినిధులు గౌడ కృష్ణారి, శ్రీరామ్ మనోహర్, గూడూరి భరత్, బిట్ల దేవానందం, గడుక ప్రభాకర్, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్**

**నిజామాబాద్, సెప్టెంబర్ 04 :**

యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యూరియా ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పలువురు స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని, రైతుల అవసరాలకు పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 70 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వచ్చే యాసంగి సీజన్ లో కూడా ఎరువుల కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లె దవాఖానా, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. పల్లెదవాఖాన ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని, వ్యాక్సినేషన్ ను నూటికి నూరు శాతం అమలయ్యేలా చూడాలన్నారు. డెంగ్యు, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణ కోసం ఫాగింగ్, స్ప్రే



జరిపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా మారిన టాయిలెట్ స్థానంలో కొత్త టాయిలెట్ మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. చిన్నారులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి

### అధికారులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 04**

ఇటీవల జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి %-% భీంగల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. అదేవిధంగా సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడి వల్ల దాదాపు కిలోమీటరు వరకు పెద్ద ఎత్తున దెబ్బతిన్న బీ.టీ రోడ్డును, కూలిన హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన కరెంటు తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి కొట్టుకుపోయి, బ్రిడ్జి కూలిపోవడంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ



నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు.

## నోమన్ చైల్డ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్..

# చిన్నారుల ఆశాకిరణం

సమయజ్యోతి న్యూస్ నిర్మల్

బ్యూరో సెప్టెంబర్ 04.

స్వచ్ఛంద సంస్థ నోమన్ చైల్డ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నిర్మల్ గత కొన్ని రోజులుగా థలసేమియా

(రక్తంలో ఎర్ర రక్తకణాలలో ఉండే హీమోగ్లోబిన్ అనే ప్రోటీన్ అసాధారణంగా ఉత్పత్తి అవడం వల్ల వచ్చే ఒక వారసత్వ రక్త వ్యాధి. దీని కారణంగా శరీరంలో ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది మరియు రోగులు తరచుగా రక్తాన్ని మార్చుకోవలసి వస్తుంది.)

**సికిల్ సెల్ అనీమియా**

(ఇది ఒక జెనిటిక్ (వంశపారంపర్య) వ్యాధి. ఇందులో ఎర్ర రక్తకణాలు సాధారణంగా గుండ్రంగా కాకుండా కొడవలి ఆకారం (సికిల్ ఆకారం)లో ఏర్పడతాయి. దీని వల్ల రక్త ప్రవాహం సరిగా జరగక నొప్పి, అలసట, రక్తహీనత, అవయవ నష్టం వంటి సమస్యలు వస్తాయి.)

**హీమోఫీలియా**

(రక్తం గడ్డ కట్టే సామర్థ్యం తగ్గిపోవడం వల్ల వచ్చే అరుదైన వారసత్వ వ్యాధి. రక్తంలో క్లాటింగ్ ఫాక్టర్స్ లోపం వల్ల గాయాలు అయినప్పుడు లేదా లోపల రక్తస్రావం ఆగకపోవడం జరుగుతుంది. చిన్న గాయాలు కూడా ప్రమాదకరమవుతాయి.)మతం మరియు జాతీ యతతో సంబంధం లేకుండా, ఈ వ్యాధుల బారిన పడిన చిన్నారులకు వైద్య సహాయం మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా నిశ్శబ్ద సేవలను అందిస్తోంది. పైన పేర్కొన్న వ్యాధులు దీర్ఘకాలికమైనవి మరియు ప్రాణాంతకమైనవి, వీటికి క్రమం తప్పకుండా దీర్ఘకాలిక చికిత్స మరియు వైద్య సహాయం అవసరం. ఈ ఫౌండేషన్ అవసరం ఉన్న కుటుంబాలకు మార్గదర్శకత్వం, వైద్య సహాయం మరియు కౌన్సెలింగ్ అందిస్తోంది. ఈ ఫౌండేషన్ ద్వారా, ఈ చిన్నారులకు (రోగులకు) సకాలంలో సహాయం మరియు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారిస్తున్నారు.

ఈ చిన్నారులకు సదరం సర్టిఫికేట్ అందించడం నుండి ప్రతి నెలా క్రమం తప్పకుండా రక్తదానంని ఏర్పాటు చేయడం వరకు ఫౌండేషన్ సకాలంలో వైద్య సహాయం అందిస్తోంది.

ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ముహమ్మద్ మన్సూర్ అహ్మద్ కృషితో, నిర్మల్‌లోని కరుణామయ వైద్యులు, నిపుణులు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ జగన్నాథం మరియు పిల్లల వైద్యుడు డాక్టర్ మురళీధర్ మొదలైన వారు రాయితీ రుసుముతో ఈ చిన్నారులకు (రోగులకు) చికిత్స చేసే బాధ్యతను తీసుకున్నారు మరియు రెండు పాథలాజికల్ ప్రయోగశాలలు కూడా ఈ చిన్నారులకు (రోగులకు) రాయితీ రుసుముతో సేవలు అందించడానికి అంగీకరించారు. ఈ చిన్నారులకు యొక్క అవసరమైన అన్ని వైద్య పరీక్షల బాధ్యతను తక్కువ ఖర్చుతో స్వీకరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముహమ్మద్ మన్సూర్ అహ్మద్ ఈ సహాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మల్, ఆదిలాబాద్ మరియు నిజామాబాద్ జిల్లాలు ఈ ఫౌండేషన్ సేవలను పొందేందుకు మరియు ఆయా ప్రాంతాలలో ఈ వ్యాధుల బారిన పడిన చిన్నారులకు మార్గనిర్దేశం మరియు వైద్య సహాయం అందించే బాధ్యతను స్వీకరించడానికి, ఈ ఫౌండేషన్‌తో కనెక్ట్ అవ్వడానికి, దానిని ప్రోత్సహించడానికి మరియు దానిని పూర్తిగా ఉపయోగించుకోవడానికి. ఈ వ్యాధుల బారిన పడిన చిన్న పిల్లలను వీలైనంత ఎక్కువ మందిని చేరుకోవడానికి మరియు వారి ప్రాణాలను కాపాడటానికి, కరుణా హృదయం మరియు మానవతా భావం ఉన్న వ్యక్తులు ఈ ఫౌండేషన్‌తో గరిష్ట సంఖ్యలో కనెక్ట్ అవ్వడం అవసరమని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముహమ్మద్ మన్సూర్ అహ్మద్ ధైర్యవంతులైన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చిన్న పిల్లల వైద్య సహాయం కోసం సమిష్టి కృషి అవసరమని ఆయన అన్నారు.

నిస్సందేహంగా, నోమన్ ఫౌండేషన్ యొక్క ఈ ప్రయత్నాలు మానవ కరుణ, సామాజిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను మరియు అటువంటి వ్యాధులతో



పోరాడుతున్న చిన్నారులకు (రోగులకు) సమాజం అండగా నిలబడవలసిన అవసరాన్ని హైలైట్ చేస్తాయి.

ఈ చిన్న పిల్లలకు ఆశాకిరణం నోమన్ ఫౌండేషన్ యొక్క ఈ గొప్ప లక్ష్యం

మన సమాజం మరియు సమాజంలో, అనేక కుటుంబాలు తలసేమియా, సికిల్ సెల్ అనీమియా మరియు హిమోఫిలియా వంటి వ్యాధుల భారంతో నిశ్శబ్దంగా పోరాడుతున్నాయి. ఈ చిన్న పిల్లలకు నిరంతర సంరక్షణ, ఖరీదైన చికిత్సలు మరియు భావోద్వేగ మద్దతు అవసరమయ్యే తీవ్రమైన పరిస్థితులు.

అతిశయోక్తి లేకుండా, నోమన్ చైల్డ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నిర్మల్ అటువంటి కుటుంబాలకు ఆశాకిరణంగా ఉద్భవించింది. కరుణ మరియు అంకితభావంతో, ఈ చిన్న పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని పెంచడానికి ఫౌండేషన్ ఈ యువ రోగులకు వైద్య సహాయం, అవగాహన మరియు భావోద్వేగ మద్దతును అందిస్తోంది, ఇది వారికి ఎంతో అవసరం. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ముహమ్మద్ మన్సూర్ అహ్మద్, నిర్మల్, ఆదిలాబాద్ మరియు నిజామాబాద్ ప్రజలు ఈ గొప్ప లక్ష్యంలో ఫౌండేషన్‌లో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధుల బారిన పడిన చిన్న పిల్లలకు వారి వారి ప్రాంతాలలో వైద్య సహాయం మరియు ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా, ప్రతి కరుణామయుడు మరియు మానవతావాది ఈ చిన్నారుల ( రోగుల ) బాధలను తగ్గించడంలో మరియు వారి జీవితాల్లో వెలుగును తీసుకురావడంలో తన పాత్రను పోషించగలడని ఆయన అన్నారు. మనమందరం నౌమాన్ ఫౌండేషన్‌తో కనెక్ట్ అవ్వడం, వారి ప్రయత్నాలను బలోపేతం చేయడం మరియు మానవతా స్ఫూర్తిని కొనసాగించడం ముఖ్యం.

## స్మశాన వాటికకు దారి లేక అవస్థలు పడుతున్న ప్రజలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

స్మశాన వాటికకు దారి చూపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్. అజయ్ మేకల ఆంజనేయులు. మండల అధ్యక్షులు పి. శంకర్ లు డీమాండ్. గురువారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో వివిధ ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే ట్రాక్టర్ గాని మరే వాహనం పెళ్ళేందుకు రహదారి లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు స్మశాన వాటికకు కిందికి వేలాడడంతో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని వారు అన్నారు. 500 రూపాయల కే సిలిండర్ అన్నారు ఆ సబ్సిడీలు డబ్బులు అందడం లేదని విమర్శించారు. గ్రామంలోచాలా మందికి రైతుల రుణమాఫీ వర్తించలేదని అన్నారు. పావలా వడ్డీకే మహిళా సంఘాలకు రుణాలు అనేవి ప్రచారానికి పరిమితం తప్ప ఏ మహిళా సంఘానికి పావలా వడ్డీ రుణాలు అందలేదని అన్నారు. గ్యాస్ ఏజెన్సీలు గ్రామంలోకి రాకుండా ఆయా మండల కేంద్రాలకు వెళ్లి గ్యాస్ ను వినియోగదారులు తీసుకునే పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కూడా ఎమ్మార్పీ కంటే అధికంగా 100రూపాయలు అదనంగా గ్యాస్ ఏజెన్సీలు తీసుకోవడం సరికాదని నేరుగా గ్యాస్ ఏజెన్సీలు గ్రామాలకు వచ్చి సిలిండర్లను సరాపరచేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో భూమిలేని కుటుంబాలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 నగదు అందుకొని కుటుంబాలు ఉన్నాయని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు బకాయిలను చెల్లించాలని కోరారు. సింగంపేట బీటీ రోడ్డునుంచి గ్రామం లోకి గ్రామం నుండి అడవి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి మూలమల్ల బిటి ప్రధాన రహదారికి రోడ్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యన్న, ఆంజనేయులు, పార్వతమ్మ, శాంతమ్మ, కథలన్న, యువకర్ణ, అంజమ్మ పాటు తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తి పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్


ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ మీద తయారుచేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్ల పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యాసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య పాల్గొన్నారు.



## గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు : సిపి సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు జరుగుతుందని గురువారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటన పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామని, సిసి కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలతోపర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు శోభయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలి. అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలి. ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలి. డి.జేలు పూర్తిగా నిషేదం. ఎటువంటి పుకార్లు నమ్మరాదు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 సంప్రదించాలి.




## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు

# పక్కా నిఘా..

## భారీ బందోబస్తుతో ఏర్పాట్లు

## ఎస్పీ డా.జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 04.

భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలైన ఏర్పాట్లు చేయబడ్డాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. భైంసా పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి,120 సిసి కెమెరాలను,%అ%4 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు అన్ని కూడా హైదరాబాద్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ%గణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు. శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా భైంసా పట్టణంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు జరగకుండా సమన్వయంతో, ఓపికతో పనిచేయాలని సూచించారు. గణేష్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు. బందోబస్తు విధులు నిర్వహించుటకు మేము, మా సిబ్బంది, సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఇటీవల భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెన వద్ద యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గురువారం పరిశీలించి, మాట్లాడారు. వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాల మరమ్మత్తు పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పాఠశాలలో ఆరోగ్య శిబిరం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

మెండోరా మండలం పోచంపాడు బాలుర నివాస పాఠశాలలో గురువారము వైద్యాధికారి మద్దుల రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో డెంగీ మలేరియా రక్త పరీక్షలు చేశారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి మురళి, ప్రిన్సిపల్ రాణి పాల్గొన్నారు.



## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి, కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో ఘనంగా "గురు పూజోత్సవం"

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 04.

హ్యుందాయ్ షోరూమ్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో గురువారం మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో "గురు పూజోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపు "మిలాద్ –ఉన్– నబీ " పండుగ జనరల్ హాలిడే ఉన్నందు వలన నేడు టీచర్స్ డే ను హ్యుందాయ్ కార్ల కంపెనీ వారు మా పాఠశాలలో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదని తెలియ జేశారు. కంపెనీ వారికి టీచర్లంటే ఎంతో గౌరవం ఉన్నది కాబట్టే వారిని సత్కరించి గౌరవించారని చెప్పారు. తర్వాత కంపెనీ వారు ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, సంతోష్, చట్ల శ్రీనివాస్, మోరే శ్రీనివాస్, మసియుద్దీన్, సురేందర్, విద్యా రాణి, సునీత, ముత్తన్న పాల్గొన్నారు. హ్యుందాయ్ కంపెనీ నిర్మల్ మేనేజర్ యశ్వంత్, మరియు కంపెనీ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ, హార్షన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బల్సుపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం వేడుకలు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి దేవరకద్ర మహబూబ్ నగర్ జిల్లా.

దేవరకద్ర మండల పరిధి బల్సుపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాధుని లడ్డు ప్రసాదం ను 1 కుమార్ కిట్టు కోట వెంకటేష్ 31,000 రూపాయలు 2.ఆపిల్ 6116రూపాయలు 3.పి. మధు 3016 సవాల్ పలికి స్వామి వారి లడ్డును కైవసం చేసుకున్నారు.



## డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి విద్యార్థులతో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీలు, ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాధాకృష్ణన్ ఔన్నత్యాన్ని వివరించారు.



## పట్టణంలోని వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 04.

నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమొంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బాలల గణేష్ సంప్రదాయ పద్ధతి లో నిమజ్జనం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో బాలల గణేష్ మండలి నిమజ్జనం సంప్రదాయ పద్ధతి లో డప్పుల బజాలతో ఎడ్ల బండి పై గణేష్ తీసుకెళ్లి సమీపం లో వాగులో నిమజ్జనం చేశారు



# సంప్రదాయ పద్ధతి గణేష్ నిమజ్జనం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 04 బజార్ హత్నూర్ బోథ్

సోనాల మండలం కేంద్రం లో సార్వజని గణేష్ మండలి వద్ద పూర్వవైభవం సంతరించుకుంది. ప్రస్తుతం డీజేలు ఉన్న ఈ కాలంలో ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎవరు ఊహించుకోలేదు ఈలాంటి సందర్భంలో ఊరి పెద్దలంతా కలిసి డీజే లకు దూరంగా ఉందామని చెప్పి మళ్ళీ పాతకాలంలో ఎలాగైతే కోలాటాల మధ్య జరుపుకున్నామో అదే రీతిన జరుపుకోవాలని నిర్ణయించుకొని ఆదివాసుల బ్యాండ్ మేళాలతో కోలాటాలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది. దీంట్లో భాగంగా ఉదయం అన్నదాన కార్యక్రమాలు జరిపారు ఈ కార్యక్రమంలో ఊరి ప్రజలందరూ పాల్గొనడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాగే కోలాటాలు ఆదివాసుల బ్యాండ్ మేళాలు మట్టి విగ్రహాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించుకోవడం కోసం మెరుపు ఏదేమైనాప్పటికీ మా గ్రామ ప్రజలు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఎంతో ఆనందదాయకం మిగతావారు కూడా దీన్ని ఆచరిస్తే ఎంతో బాగుంటుందని కోరుకుంటాం ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు పాల్గొన్నారు



## ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దిన వేడుకలు

సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి




అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని మహా ముత్తారం మండలం ములుగు పల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివరావు అన్నారు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి ని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులని పూలమాలలు శాలువా తో ఘనంగా సన్మానించారు అనంతరం సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని సర్వేపల్లి రాధాకృష్ణ భారత రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా ఉపాధ్యాయునిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడుపనిచేస్తూ విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త అని వారి జీవిత చరిత్రను విద్యార్థులు చదివి సర్వేపల్లి వారసులుగా ఎదగాలని పేర్కొన్నారు అనంతరం విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పిల్లల డాన్సులు మరియు స్పీచ్ లు అందరిని ఆకట్టుకున్నాయి విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ తరగతుల వారిగా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్ నాయక్ సక్కరాం నాయక్ కామిడి సతీష్ రెడ్డి ఎస్ చంద్రకళ పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి పి వెంకటేష్ సిఆర్పి బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఉపాధ్యాయ దినోత్సవాన్ని, డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని బాల్కొండ మండలంలోని శ్రీ భాష్యం పాఠశాలలో గురువారము కరస్పాండెంట్ భూష రత్నాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ తన చేతుల మీదుగా అందజేశారు



# వినాయక నిమజ్జనంలో మహిళల నూత్యాలు అందరిని ఆకట్టుకున్నారు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని గాంధీనగర్ వినాయక మండపంలో తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనం సందర్భంగా మహిళలు నల్లా నాగులో నల్లనాగులో అంటూ, భక్తి పాటలకు మహిళలు అదిరిపోయే స్టెప్పులు వేసి నూత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి పార్వతమ్మ, కుమ్మరి గంగమ్మ, కుమ్మరి పద్మమ్మ,కుమ్మరి ఆంజలమ్మ, హొటల్ సిద్ధమ్మ, కుమ్మరి సుజాత, అనురాధ, కుమ్మరి వెంకటేష్ కుమ్మరి బాలకృష్ణ తెలుగు రవి, తెలుగు నరేష్ కుమ్మరి నరేష్ కుమ్మరి కురుమన్న, కుమ్మరి రాములు, కుమ్మరి లక్ష్మన్న, కుమ్మరి బాలకృష్ణ, తెలుగు రవి తెలుగు నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి నవరాత్రుల అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే జీ ఎం ఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్తకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని దర్శించుకుని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ వంగరి అశోక్ మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



# వరద బాధితులను ఆదుకుంటాం

## : కామారెడ్డి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

వరద బాధితులను ఆదుకుంటామని, భారీ వర్షాలతో వరద తాకిడికి దెబ్బతిన్న రోడ్లు వంతెనలు పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టనున్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు లతో కలిసి, కామారెడ్డి పట్టణం జిఆర్ కాలనీలో పర్యటించి, ముంపు బాధితుల సమస్యలు తెలుసుకుని, వారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పర్యటన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధికారుల ద్వారా జరిగిన నష్టాన్ని తెలుసుకొని, వారిని ఆదుకొని, వర్షానికి కొట్టుకుపోయిన రోడ్లు, బ్రిడ్జిలు తక్షణమే నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. మృతి చెందిన వారికి ఐదు లక్షలు, ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణానికి సహాయం చేస్తామని, అందరిని ఆదుకుంటామన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఏర్గట్ల మండల కేంద్రంలో గురువారము బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ పర్యటించి, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు సున్నపు ఇస్తారి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. మెరుగు గణపతి పితృవియోగం పొందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బద్దం ముత్యంరెడ్డి పితృవియోగం పొందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేండ్ల మారుతి మాతృవియోగం పొందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. ఇబ్రహీంపట్నం పెద్ద భూమన్న సతీ వియోగం చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేపూరి భూమేష్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పదివేల ఆర్థిక సాయం అందజేశారు. సారంగి గంగాధర్ పితృవియోగం పొందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# రామచంద్రాపురం లో వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గురువారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు శనివారం నిర్వహించనున్న నిమజ్జనం సందర్భంగా అన్ని చెరువుల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్ పరమేష్ యాదవ్ ఐలేష్ యాదవ్ రాజు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు



# బెస్ట్ న్యూమరాలజిస్ట్ నేషనల్ అవార్డుకు ఎంపికైన విశ్వంక్ సేన్ రమేష్ నాయక్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత కొత్త తండా కు చెందిన విశ్వంక్ సేన్ రమేష్ నాయక్ చిన్ననాటి నుండి విద్యపై ఆసక్తితో చదివే లక్ష్యంగా పెట్టుకొని న్యూమరాలజిస్ట్ గా ఎదిగి జాతీయ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయం. ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన నీతి అయోగ్ చే గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ వారు అకల్ట్ సైన్స్ రంగాలైన న్యూ మారాలజిస్ట్, జ్యోతిష్యం, వాస్తు, హస్త సాముద్రికం, లలిత కళలు, యోగ ధ్యానం వంటి రంగాలలో కృషిచేసిన వారికి ప్రతి ఏటా జాతీయ అవార్డులను ప్రధానం చేస్తారు. 2025 సంవత్సరానికి గాను న్యూ మారాలజిస్ట్ రంగంలో విశిష్టంగా కృషిచేసిన రమేష్ నాయక్ వివిధ యూట్యూబ్ ఛానల్లో 1000 కి పైగా న్యూ మారాలజిస్ట్ ఇంటర్వ్యూలు ఇవ్వడం జరిగింది. వీరి కృషిని గుర్తించిన మనం ఫౌండేషన్ వారు సెప్టెంబర్ 7న హైదరాబాద్ కళాభవన్ సిటీ కల్చర్ సెంటర్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు లో డాక్టర్ కె. చక్రవర్తి చేతుల మీదుగా వార్డును అందుకోనున్నారు. అమరచింత గిరిజన తండా వాసి ఎల్.వి. రమేష్ నాయక్ జాతి అవార్డుకు ఎంపిక కావడం పట్ల అమరచింత పుర ప్రముఖులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# గుడి చెరువులో నిమజ్జన ప్రక్రియను బోటులో వెళ్లి పరిశీలించిన విప్, కలెక్టర్, ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేములవాడలో గురువారం వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. శోభాయాత్రను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. అలాగే గుడి చెరువులో నిమజ్జన ప్రక్రియను విప్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అనంతరం వినాయకుడికి పూజలు చేశారు. నిమజ్జన స్థలం వద్ద అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల భక్తి గీతాలు, ఇతర కళాకారుల మ్యాజిక్ షో భక్తులను అలరించింది. పిల్లలు, పెద్దలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, ఆర్డీవో రాధాబాయి, తహసిల్దార్ విజయ్ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యాలయం ఆవరణ పరిశుభ్రం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు గురువారం చేశారు. ఆ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను అధికారులు బ్లేడ్ ట్రాక్టర్, సిబ్బందితో పరిశుభ్రంగా చేయించడంతో ఆవరణ అంతా శుభ్రంగా మారింది. పోతిరెడ్డిపల్లిలో..ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పా పనులు చేశారు. ఆ గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటించి, వెంటనే పరిశుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు రోడ్డు వెంట, వీధుల్లో పారిశుధ్య పనులు, చెత్తా చెదారం తొలగించారు. అంగన్వాడీ విద్యార్థుల సౌకర్యార్థం తాత్కాలికంగా గ్రామపంచాయతీ భవనంలోని ఒక గదిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు కేటాయించారు. దీంతో అంగన్వాడీ కేంద్రాన్ని జీపీ భవనంలోని గదిలోకి తరలించారు. విద్యార్థులకు సౌకర్యాలు ఉన్న గది అందుబాటులోకి వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి

విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం


నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి

కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి

యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి

కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



**కామారెడ్డి, సెప్టెంబరు4 (సమయజ్యోతి):**

వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన వేడుకలలో పాల్గొన్న సీఐ శివకుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలో గురువారం రాత్రి వినాయక నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ వార్డులలో కొలువు దీరిన గణనాధునికి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాలతో పాటు అన్నప్రసాదాలు, అన్నదానాలు భక్తులకు పంపిణీ చేశారు. వివిధ వార్డులలో ఆయా వినాయక ట్రాక్టర్ల వద్ద యువకులు నూత్యాలు, డాన్సులు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. పట్టణంలోని 1వ, వార్డు రవీంద్ర నగర్ వినాయక మండపం వద్ద సిఐ శివకుమార్, ఎస్సై స్వాతి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రవీంద్ర నగర్ యూత్ సిఐ, ఎస్సైలను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు, మహిళ మణులు తదితరులు పాల్గొన్నారు.



## డీజే యజమానులపై కేసులు నమోదు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూరు పట్టణంలో గురువారం గణేష్ నిమజ్జనం సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి డీజేలు పెట్టిన బడా భీముగల్ గ్రామానికి చెందిన కళ్లగడ్డ ప్రణయ్, మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన సంఘ శివకృష్ణ, మోర్తాడ్ మండలం వడుయాట్ గ్రామానికి చెందిన పుల్లంటి శివకుమార్ లపై కేసు నమోదు చేసి, డీజేలను స్వాధీన పరుచుకున్నట్లుగా ఆర్మూర్ స్టేషన్ హౌస్ అధికారి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.



## ఓటరు కార్డులు ఒకటికి

# మించి ఉంటే నేరం

### అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి

### లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు4(సమయజ్యోతి):**

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్త జనసంద్రం

### భారీగా తరలివచ్చిన భక్తజనం

**హైదరాబాద్, సెప్టెంబరు4(సమయజ్యోతి):**

ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.



## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

### ట్రంప్‌కు శశిథరూర్ సలహా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు4(సమయజ్యోతి):**

ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయని థరూర్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.



మరోమారు భారీగా

# డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ పెడ్లర్లతో పాటు

## 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్4(సమయజ్యోతి):

నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు- 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కన్స్యూమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు.ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు- గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ స్లపై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు- పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎ-కై-÷-సజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు- 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు- చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు- యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణమవుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# యూరియా కొరతపై ఆందోళన

## మంత్రి క్యాంపు

## కార్యాలయం ముట్టడి

సిద్దిపేట,సెప్టెంబర్4(సమయజ్యోతి):

రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు- చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కవిత సస్పెన్షన్


# సరైనదే

## కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా హరీష్

## రావుపై విమర్శలు అనుచితం: పద్మాదేవేందర్

మెదక్,సెప్టెంబర్4(సమయజ్యోతి):

ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈ-టె-ల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె- ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు.



## ట్రేడ్ టారిఫ్స్ తీరు

# దారుణం

## కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు

## అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం



బీజింగ్,సెప్టెంబర్4(సమయజ్యోతి):

భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబీస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు- వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ- తీవ్ర చర్చనీయాంశమైంది.

# జీఎస్టీ భారాలతో తప్పుదోవలో కేంద్రం

## ఈ మాత్రం సంస్కరణలకు ఎనిమేదేళ్ల

## కాలయాపన ఘాటుగా వమర్శలు చేసిన చిదంబరం

న్యూఢిల్లీ,సెప్టెంబర్4(సమయజ్యోతి):

వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు- తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు- కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు. తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్‌ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు. ఆలసయంగా అయినా కొంత సడలింపు ఇచ్చినా, పూర్తిస్థాయి సంస్కరణలకు అవకాశం ఇవ్వలేదన్నారు.

# గణేశ ఉత్సవాల్లో లడ్డూల వేలం వెర్రి

## మైహోం భూజాలో రూ.51లక్షలు పలికిన ధర

## కోకాపేట పౌలోమి అవంతెలో రూ. 8.5లక్షలు

హైదరాబాద్,సెప్టెంబర్4(సమయజ్యోతి):

రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఇదిలావుంటే గేటెడ్ కమ్యూనిటీల్లో వేలంలో లడ్డూలను పోటీపడి కొంటున్నారు. లక్షల్లో వేలంపాటలు పాడుతున్నారు. కోకాపేట పౌలోమి అవంతెలో వినూత్నంగా రెండు లడ్డూలు, రెండు పంచలకు వేలంపాట పాడారు. పెద్దలడ్డూ ధర 8,50 లక్షలు పలకగా విక్రమ్ అనే స్థానిక నివాసి కొన్నాడు. వేలంలో పాల్గొని అతను లడ్డూను దక్కించుకున్నాడు. ఇక చిన్నలడ్డును 3 లక్షలకు ఇతరులు దక్కించుకున్నారు. అలాగే చిన్నపంచె 20వేలు, పెద్ద పంచె 30 వేలకు, హుండీ లక్షరూపాయాలకు వేలంలో అమ్ముడు పోయాయి. ఈ యేడు ఇక్కడ కొత్తగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. అలాగే వర్టెక్స్ పనాచీ కమ్యూనిటీలో లడ్డూ 3లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఆయా కమ్యూనిటీల్లో ఇదో సెంటిమెంట్‌గా మారింది. గణపతి లడ్డూ దక్కితే పట్టిందల్లా బంగారం అన్న నమ్మకం ఏర్పడింది. ఇకపోతే గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు- రికార్డు ధర పలికిన విషయం విదితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ- వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.

## మరోమారు పెరిగిన

## బంగారం ధరలు

హైదరాబాద్,సెప్టెంబర్4(సమయజ్యోతి):

దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లు స్వల్పంగా అటుఇటుగా ఉన్నాయి.



## స్కూలు బస్సు కిందపడి

# చిన్నారి మృతి

నల్గొండ,సెప్టెంబర్4(సమయజ్యోతి):

నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు- నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట

## అరెస్ట్ చేయకుండా

## మధ్యంతర రక్షణ



న్యూఢిల్లీ,సెప్టెంబర్4(సమయజ్యోతి):

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలుగుదేశం పార్టీ నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావుల హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీ-సులు జారీచేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. అంతవరకూ వారిని అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది.

# డిఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

## మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్ జిల్లాల్లో

## వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు

**అమరావతి,సెప్టెంబర్4 (సమయజ్యోతి):**

డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజక వర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటు-న్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీ-లో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం. ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటు-ంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు. అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసించారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్,సెప్టెంబరు4(సమయజ్యోతి):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# జిఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు సంస్కరణలను

## స్వాగతించిన బాబు, పవన్

**అమరావతి,సెప్టెంబరు 4(సమయజ్యోతి):**

జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు- తెలిపారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పుకొచ్చారు. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటు-ందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

# ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ముప్పు

**విజయవాడ,సెప్టెంబర్4(సమయజ్యోతి):**

గన్నవరం విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. గన్నవరం విమానాశ్రయం నుండి 8 గంటలకు బెంగళూరు వెళ్ళనున్న ఎయిర్ ఇండియా విమానం టేక్ అప్ సమయానికి ఫ్యాను రెక్కలు పక్షి ఢీకొన్నది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని నిలిపివేశారు. దీంతో ప్రమాదం తృటిలో తప్పింది.



# డిజె సౌండ్‌కు గుండెపోటుతో యువకుడు మృతి

**విజయనగరం,సెప్టెంబర్4(సమయజ్యోతి):**

బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో విషాదం చోటు-చేసుకుంది. బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర చేపట్టారు. హరీశ్(22) అనే యువకుడు డిజె ముందు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షించిన వైద్యులు తెలిపారు. డిజె శబ్దానికి తట్టు-కోలేక అతడు చనిపోయాడని పరీక్షించిన వైద్యులు తెలిపాడు. భారీ శబ్దం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకుండా ఎక్కువ సేపు డ్యాన్స్‌లు చేస్తే శరీరం అలసటకు గురై గుండెపోటు- పోటు- వచ్చే అవకాశం కూడా ఉంది. గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడి కుటు-ంబ సభ్యులు కన్నీంటిపర్యంతమయ్యారు.

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

## ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా

## రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

## ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు

## 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు

## పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు

## ఎపిఒ కేబినేట్ కీలక నిర్ణయాలు

**అమరావతి,సెప్టెంబరు4(సమయజ్యోతి):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. 25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ. 2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు- చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.



# నరనరాన విషం నింపుకునన్న జగన్

## మాజీమంత్రి ప్రత్తిపాటి విమర్శలు

**అమరావతి,సెప్టెంబరు 4(సమయజ్యోతి):**

జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే’ అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. నీ వైఖరి మార్చుకోవాలంటూ వైఎస్ జగన్‌కు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు టీ-డీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు నాయుడిని చూసి తన వైఖరి మార్చుకోవాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు.

# టూవీలర్‌ను ఢీకొన్న టాటా ఏస్

## వ్యక్తి అక్కడిక్కడే మృతి

**అనంతపురం,సెప్టెంబర్4(సమయజ్యోతి):**

ద్విచక్ర వాహనం టాటా ఏసీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పుట్లూరు మండల పరిధిలోని గూడూరు గ్రామ సమీపంలో గురువారం చోటు-చేసుకుంది. పోలీసుల వివివరాల మేరకు మండల పరిధిలోని వెంకన్న పల్లి గ్రామానికి చెందిన అంబటి సుధాకర్ రెడ్డి (38) తండ్రి వెంకట సుబ్బారెడ్డి తన గ్రామము నుండి టు- వీలర్ నందు స్టీల్ ఎ÷-లాంట్ కు వెళుతుండగా శనగల గూడూరుకు సుమారు ఒక కిలోమీటర్ దూరంలో తాడిపత్రి వైపు నుండి ఆటో టాటా ఏసీ నందు కోళ్లు వేసుకుని వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఇతనికి తలపైన మరియు కాలికి బలమైన గాయము కలిగి అన్ కాన్‌స్టెన్సీ లో ఉన్నాడు. ఇతనిని మెరుగైన చికిత్స కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అనంతపురానికి వెళుతూ మార్గం మధ్యలో చనిపోయాడు. బాడీని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు- పోలీసులు తెలిపారు.

# శిఖర్ ధావన్‌కు సమన్లు జారీ చేసిన ఈడీ



భారత జట్టు మాజీ ఓపెనర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు ??జారీ చేసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఆయనను ప్రశ్నించడానికి పిలిచారు. నివేదికల ప్రకారం, ఈ దర్యాప్తు ధావన్ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇ%బబెట్ కి సంబంధించినది. ఇప్పుడు ఈ విషయంలో తన పాత్రను స్పష్టం చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శిఖర్ ధావన్‌ను దర్యాప్తులో చేరమని కోరింది. ఇటీవల, టీమిండియా మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్‌లను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. త సంవత్సరం నుంచి అనేక మంది బాలీవుడ్, సౌత్ సినీ నటులు, క్రికెటర్లు అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు దర్యాప్తులో ఉన్నారు. ఈ జాబితాలో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, హర్భజన్ సింగ్, ఊర్వశి రౌతేలా, సురేష్ రైనా ఉన్నారు. ఇప్పుడు శిఖర్ ధావన్ పేరు కూడా దీనికి జోడించారు. ఇటీవల భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్ ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. ఇప్పుడు ఈ కేసులో శిఖర్ ధావన్‌కు కూడా సమన్లు ??జారీ చేసింది. ఈ సమయంలో, ఆగస్టులో అరెస్టయిన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లు చాలా తక్కువ సమయంలోనే రూ.2,000 కోట్లకు పైగా సంపాదించాయని ఆరోపించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడైన వీరేంద్ర, దుబాయ్‌లోని అతని సహచరులు వివిధ గేట్‌వేలు, ఫిన్‌టెక్ సర్వీస్ ప్రొవైడర్లను ఉపయోగించి అనేక గేమింగ్ వెబ్‌సైట్‌లను నడుపుతున్నారని, నిధులను సేకరించడానికి, వారి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిజమైన ఇ-కామర్స్ వ్యాపారాలుగా దాచిపెట్టారని కూడా అది పేర్కొంది. ఆగస్టులో సిక్కింకు చెందిన చిత్రదుర్గ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను ఈడీ అరెస్టు చేసింది. అక్కడ ఆయన క్యాసినో అద్దెకు తీసుకోవడానికి వెళ్లారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టం ద్వారా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించింది. అక్రమ బెట్టింగ్ కేసులో ఈడీ నిరంతరం చర్యలు తీసుకుంటోంది.

# సెమీస్‌కు జానిక్ సిన్నర్, ఒసాక

ప్రతిష్ఠాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్, పోలాండ్ స్టార్ ఇగా స్వైటెక్, 11వ సీడ్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా మచోవాకు చుక్కెదురైంది. ఈ టాప్ సీడ్ ఆటగాళ్లను ఓడించిన అమెరికా స్టార్ అమాండా అనిసిమోవా, జపాన్ దిగ్గజం నవోమి ఒసాకా సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. గురువారం తెల్లవారుజామున జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా స్టార్, 8వ సీడ్ అమాండా అనిసిమోవా 6-4, 6-3 తేడా ఇగా స్వైటెక్‌ను ఓడించింది. గంటా 36 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అమెరికా ప్లేయర్ అమాండా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. 4-4తో సమంగా ఉన్న సమయంలో అనిసిమోవా తన దూకుడు ఆటతో స్వైటెక్ సర్వీసును బ్రేక్ చేసి వరుస పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో 6-4తో తొలి సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్ ఆరంభంలోనూ స్వైటెక్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనిసిమోవా బలంగా పుంజుకుని వరుసగా బ్రేక్ పాయింట్స్ సాధించి 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ పరిస్థితుల్లో స్వైటెక్ సర్వీసులో ఆమె చేసిన డబుల్ ఫాల్ట్‌తో అనిసిమోవాకు మ్యాచ్ పాయింట్ లభించింది. ఈ మ్యాచ్‌లో అమాండా అనిసిమోవా ఒక ఏస్‌తో పాటు 23 విన్నర్స్ కొట్టింది. 12 అనవసర తప్పిదాలు చేసిన అమెరికా స్టార్.. 2 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 4 బ్రేక్ పాయింట్స్ సాధించింది. మరోవైపు 2 ఏస్‌లు, 13 విన్నర్స్ కొట్టిన ఇగా స్వైటెక్.. 18 అనవసర తప్పిదాలతో పాటు 3 డబుల్ ఫాల్ట్స్‌తో మూల్యం చెల్లించుకుంది. 5 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా రెండింటిని మాత్రమే గెలుచుకుంది. ఇది కూడా ఆమె ఓటమిని శాసించింది. మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నవోమి ఒసాకా (జపాన్), 6-4, 7-6 (3) తేడాతో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జపాన్ స్టార్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. తనదైన దూకుడు, పవర్‌ఫుల్ గేమ్‌తో ఒసాకా తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకుంది. ముచోవా ప్రతిఘటించినప్పటికీ ఒసాకా తన సర్వీస్ గేమ్‌లో పటిష్టంగా ఉండి తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో ఇద్దరు ప్లేయర్స్ హోరాహోరీగా తలపడ్డారు. దాంతో ఫలితం ఉత్కంఠగా మారింది. తమ సర్వీసులను నిలుపుకునేందుకు ఇద్దరు తీవ్రంగా పోరాడారు. స్కోర్ 6-6తో సమం కాగా.. టై-బ్రేక్‌కు దారి తీసింది. టై బ్రేక్‌లో ఒసాకి తన అనుభవాన్ని ఉపయోగించి 7-3తో గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో 8 ఏస్‌లు, 28 విన్నర్స్ కొట్టిన ఒసాకా 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 22 అనవసర తప్పిదాలు చేసింది. 10 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 3 గెలుచుకుంది. మరోవైపు ముచోవా 4 ఏస్‌లు, 24 విన్నర్లు కొట్టింది. 28 అనవసరం తప్పిదాలతో పాటు 5 డబుల్ ఫాల్ట్స్ చేసింది. 8 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 2 గెలుచుకుంది. ఒసాకా 71 పాయింట్స్‌తో పాటు 13 గేమ్స్ గెలవగా.. ముచోవా 64 పాయింట్స్‌తో పాటు 10 గేమ్స్ గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో ఒసాకా తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ఇటాలియన్ స్టార్ జానిక్ సిన్నర్ 6-1, 6-4, 6-2 తేడాతో ఇటలీకే చెందిన 10వ సీడ్ లోరెంజో ముసెట్టిని ఓడించాడు. తొలి సెట్‌ను జానిక్ సిన్నర్ పూర్తి ఆధిపత్యం చెలాయించి సునాయస విజయాన్నందుకున్నాడు. రెండో సెట్‌లో లోరెంజో ప్రతిఘటించినా.. జానిక్ సిన్నర్ తన అనుభవంతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జానిక్ సిన్నర్ 10 ఏస్‌లు కొట్టాడు. 5 బ్రేక్ పాయింట్స్ సాధించిన అతను 28 పాయింట్స్ గెలుచుకున్నాడు. మరోవైపు 2 ఏస్‌లు మాత్రమే కొట్టిన లోరెంజో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా గెలవలేదు. శనివారం జరిగే సెమీఫైనల్లో జానిక్ సిన్నర్.. కెనడా ప్లేయర్ ఫెలిక్స్ అగర్‌తో తలపడుతాడు.



# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్..

## టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ

కొత్త వస్తు సేవల పన్ను రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై %+ూ% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో చూడొచ్చు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయించారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు.



దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకారం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000 టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది. ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు. కానీ, ఇప్పుడు వారి సంఖ్య తగ్గవచ్చు. ఇది ఐపీఎల్ ప్రజాదరణను ప్రభావితం చేయవచ్చు. మరోవైపు, గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమాలపై జీఎస్టీ విధించలేదు. గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమానికి టికెట్ ధర రూ. 500 అయితే, దానిపై జీఎస్టీ ఉండదు. అంతకంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పాటు, బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది.



# అయ్యర్‌కు కెప్టెన్సీ ఇవ్వాలనడం సరికాదు

## రాజస్థాన్ రాయల్స్ వెటరన్ పేసర్ సందీప్

ఐపీఎల్ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియా కెప్టెన్సీ ఇవ్వాలనడం సరికాదని రాజస్థాన్ రాయల్స్ వెటరన్ పేసర్ సందీప్ శర్మ అన్నాడు. ఇంత కంటే తెలివి తక్కువ పని మరొకటి ఉండదని అభిప్రాయపడ్డాడు . ఐపీఎల్‌లో జట్టును నడిపించడం, టీమిండియాకు సారథ్యం వహించడం ఒకటి కాదన్నాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కని విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేసినా..భారత టీ20 జట్టులోకి తీసుకోకపోవడంపై ఫ్యాన్స్, విశ్లేషకులు తప్పుబట్టారు. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడని, టీమిండియా కెప్టెన్‌గా నియమించాల్సిన ఆటగాడిని జట్టులోకి తీసుకోరా? అని విమర్శలు గుప్పించారు. టీమిండియాను నడిపించాల్సిన ఆటగాడిని రాజకీయాలతో పక్కనపెడుతున్నారని మండిపడ్డారు. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన సందీప్ శర్మ.. ఈ వాదన సరికాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్‌లో మెరుగ్గా రాణించినంత మాత్రాన శ్రేయస్ అయ్యర్‌ను టీమిండియాకు కెప్టెన్ చేయాలనడం సరి కాదు. ఐపీఎల్ జట్టుకు సారథ్యం వహించడం, భారత జట్టును నడిపించడం పూర్తిగా భిన్నమైన విషయాలు. ప్రజలు ముందుగా ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలి. బీసీసీఐకి సొంత దేశీయ లీగ్ ఉంది. అక్కడ ఎంతో మంది ఆడుతుంటారు. కానీ అంతర్జాతీయ జట్టును ఎంపిక చేసేటప్పుడు అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంచుకుంటారు. ఆ 15 మంది ఆటగాళ్లను నడిపించే అత్యుత్తమ సారథిని ఎంపిక చేస్తారు. కానీ, ఐపీఎల్‌లో స్థానిక ఆటగాళ్లు, యువ ఆటగాళ్లు, విదేశీ ఆటగాళ్లతో మిశ్రమ జట్టు ఉంటుంది. కాబట్టి ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు కెప్టెన్ చేయాలని అడగడం అర్థరహితం.'అని సందీప్ శర్మ చెప్పుకొచ్చాడు. సందీప్ శర్మ అభిప్రాయం పక్కన పెడితే.. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ అద్భుతంగా ఉంది. అతను ఐపీఎల్‌లోనే కాకుండా దేశవాళీ టోర్నీల్లో కూడా ముంబైని అద్భుతంగా నడిపించాడు. 2024-25 విజయ్ హజారే ట్రోఫీలోనూ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 325 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లోనూ కేకేఆర్‌ను విజేతగా నిలబెట్టిన అయ్యర్.. పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్ చేర్చాడు.

# పాకిస్థాన్ జట్టు ఘోర పరాజయం


## అఫ్గానిస్థాన్ చేతిలో 18 పరుగుల తేడాతో

## ఓటమి చెత్త ఫీల్డింగ్‌తో మూల్యం చెల్లించుకుంది



ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు పాకిస్థాన్ జట్టు ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దాయాదీ అఫ్గానిస్థాన్ చేతిలో 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. యూఏఈ వేదికగా జరుగుతున్న ట్రై సిరీస్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో చెత్త ఫీల్డింగ్‌తో మూల్యం చెల్లించుకుంది. తద్వారా చెత్త రికార్డ్‌ను తమ పేరిట లిఖించుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడాది కాలంలో అత్యధిక క్యాచ్‌లు నేలపాలు చేసిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంది. 2024 నుంచి పాకిస్థాన్ జట్టు మొత్తం 48 క్యాచ్‌లను చేజార్చడంతో పాటు రనౌట్స్‌ను మిస్ చేసుకుంది. మైదానంలో 89 సార్లు మిస్ ఫీల్డ్ చేసింది. క్యాచ్‌లు, రనౌట్స్ పరంగా చూస్తే.. 41 జట్లతో పోల్చితే పాకిస్థాన్ అత్యంత జట్టుగా అగ్రస్థానంలో ఉంది. ఇక మిస్‌ఫీల్డ్‌ల పరంగా వెస్టిండీస్(90) రెండో స్థానంలో కొనసాగుతోంది. 12 పూర్తి స్థాయి జట్లలో పాకిస్థాన్ క్యాచింగ్ సామర్థ్యంలో 81.4 శాతంతో 8వ స్థానంలో నిలిచింది. ఈ గణంకాలే ఫీల్డింగ్‌లో పాకిస్థాన్ ఎంత దారుణంగా ఉందోననే విషయాన్ని స్పష్టం చేస్తోంది.ఈ చ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 169 పరుగులు చేసింది. సెదికుల్లా అటల్(45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 64), ఇబ్రహీం జద్రాన్(45 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రఫ్(4/27) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. సయిమ్ అయుబ్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులే చేసింది. హ్యారీస్ రౌఫ్(16 బంతుల్లో 4 సిక్స్‌లతో 34 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అఫ్గాన్ బౌలర్లలో ఫజలక్ ఫరూఖీ(2/21), రషీద్ ఖాన్(2/30), మహమ్మద్ నబీ(2/20), నూర్ అహ్మద్(2/20) రెండేసి వికెట్లు తీసారు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగానే ఆసియా కప్ 2025 ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 14న భారత్‌తో జరిగే హైఓల్టేజ్ మ్యాచ్‌తో పాకిస్థాన్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్ లేకుండా పాకిస్థాన్ ఈ టోర్నీ ఆడనుంది.

# ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్




టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన –టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు– ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.

# అమెజాన్ ప్రైమ్‌లో 11నుంచి కూలీ




రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ– ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ– వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ–టీ–లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు–. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు–కుని అక్కడిక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది. సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.

# పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

## విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామినన్




జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు.

# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటిగ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ–జర్, –ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే–టె–స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ –ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ –ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ– చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ –ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు –ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు–గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ –ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు–ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది.



# అల్లరి నరేశ్ ..ఆల్కహాల్ టీజర్ విడుదల

అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ–జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల

సమాహారాన్ని ఈ టీ–జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు–డిగా పేరు గాంచిన అల్లరి నరేష్, 'అల్క హాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అంది ంచబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు– కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ–ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు–, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్–టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685